The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాతి ప్రాతపత్రిక కోరినవా రెలకు పరిమితి లేదు

HYDERABAD, (Dn) MONDAY 11 9-33

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ భాద్రపద బ॥ ౭ సోమవారము ౬-౧౨-౧౩౪౨ ఫ. { సంచిక ౩౬

దేశీయ సంస్థానములు

[రాజకీయ విద్యార్థి]

(గత సంచిక తరువాయి III)

(౩) రాజపుటానాయందు మొత్తము ౨౧ సంస్థానములున్నవి. దీనియందు రెండుజాట్ ఒక మహమ్మదీయ, మిగిలిన ౧౮ రాజపుత్ర సంస్థానములు. వీటి వైశాల్యము ౧౨౭,౫౪౧ చదరపు మైళ్లు, జనసంఖ్య ౧౦,౪౯౦,౦౦౦, ఆదాయము ౬,౨౨౫,౭౫౦౦౦ రూపాయలు.

ఈ సంస్థానములలో కొన్నిటిచరిత్ర చరిత్రకంటెను ముందటికాలమునకు బోవును. ఉదయపుర సంస్థానాధీశుడగు "మహారాణా" జనాను చక్రవర్తి వలె తనను సూర్యవంశపు వానినిగా జెప్పుకొనుచున్నాడు. ఇతడు అన్నిటికంటె పూర్వ వంశముయొక్క ప్రతినిధి ఉదయపురము క్రి.శ. ౧౫౬౮ సం॥ రందు స్థాపింపబడినది. మాధ్యమిక కాలము చరిత్రయంతయు, రాజపుత్రులవీర్యగాంభీర్యములచే నిండియున్నది. క్రీ॥ శ॥ ౧౮౧౮ సం ము నందు రాజపుత్రసంస్థానములన్నియును ఈస్టు ఇండియా కంపెనీయొక్క అధికారము నంగీకరించినవి. ప్రస్తుతము రాజపుత్రస్థానపు ఏజన్సీకి గవర్నరు జనరల్ గారి ప్రతినిధి యొకడు అజమీరును నందుండును. అజమీరు రాజపుత్ర సంస్థానముల చే జుట్టుకొనబడియున్నది. గవర్నరు జనరల్ గారి పాలనయందున్న బ్రిటిషుహిందూస్థానముయొక్క జిల్లా అజమీరునందుండి ప్రతినిధి, బ్రిటిషుప్రభుత్వమునకును రాజపుత్ర సంస్థానములకును ఉండు బంధమును గాపాడుచుండును.

ఈ సంస్థానములన్నియును, పరంపరగా వచ్చుచున్న నిరంకుశత్వముచే పరిపాలింపబడుచున్నవి. ఒక బికనీరు సంస్థానము తప్ప దేని యందును, శాసన నిర్మాణసభ యనునది లేదు. సంస్థానాధికారి ఇష్టము మరియు ఆజ్ఞ అచరణయే చట్టము. న్యాయపరిపాలన లేదు. సంస్థానాధీశుడైనను లేక కార్యదర్శి ఒకకార్యమును నేరముగా స్వయంనిర్ధారణ గావించి స్వయముగా శిక్ష యేర్పాటుగావించి అశిక్ష నొసంగుటకై క్రిందిఅధికారులకు స్వయముగా ఆజ్ఞ నిచ్చెదరు.

రాష్ట్రీయ ప్రజలకు, పత్రికాస్వాతంత్ర్యము, వాక్స్వాతంత్ర్యము, మతస్వాతంత్ర్యము వ్యక్తి మరియు ఆస్తి యొక్క రక్షణ నిచ్చు చట్టములు లేవు. రాజకీయసభలు గావించు అధికారము రాజకీయవిమర్శలను ప్రకటించు పత్రికలు బొత్తిగా నిషేధింపబడినవి. రాష్ట్రీయమునుండి వెలిజేయబడి వాదు విచారణలేక కారాగారముల కంపబడిన వారు, అస్తులాక్రమించిన వారెందరో కలరనుట అతిశయోక్తి గాజాలదు. ప్రజల ప్రాథమిక హక్కులపై ఎన్నియో ప్రతిబంధకములు శాసనపూర్వకమైన అటంకములు కలుగజేసినవి. మృదువైన విమర్శనలు ప్రకటించు పత్రికలు కూడా నిషేధింపబడినవి ముఖ్యముగా ప్రజలయందుండు నిరాశ ప్రభుత్వోద్యోగుల బెదరింపు ఎక్కువగా వ్యక్తిస్వాతంత్ర్యమున కడ్డముగుచున్నవి.

సరియైన స్థానికసంస్థలులేవు. పురపాలక సంఘము లున్నవిగాని, అవి యెన్నికల పద్ధతిచే నేర్పడక బాధ్యతాయుతములుగాక ప్రభుత్వముచే నేర్పాటుగావింపబడిన అధికారులచే నిండియున్నవి. స్థానికబోర్డులు రాజపుత్రస్థానమునందు లేవు; కొద్దిబిక్కనిరులందు తప్ప యితరస్థానముల యందు గ్రామపంచాయితీలు లేనేలేవు.

రాజపుత్రస్థానమునందలి సంస్థానములయందింకను దాస్యము (Slavery) అచరణయందున్నది. ౧౯౨౧, ౭౦౦౦ మంది దాస్యము నలుపువారున్నటుల అంచనా వేయబడినది. ప్రతిరాజపుత్ర సంస్థానాధీశుని జాగీర్దారు యింటియందు వీరిని జూడనచ్చును. వీరి వివాహసమయములయందు వరదక్షిణలో యొకభాగముగా నియుబడుదురు. కొన్నిసమయములయందు రహస్యముగా వీరు అమ్మబడుదురు. వీరివారలకు పాతివ్రత్యమునైనను నీతి (Chastity) నైనను సంపూర్ణాధికారము గలదు. వీరి వివాహములకు డాకులయజమాని తన అనుకూలత ప్రకారము జరుపుచుండును. వ్యక్తిదౌర్జన్యము, మానభంగములు దురదృష్టులపైన సామాన్యముగా జరుపబడుచుండును.

బేగారు లేక వెట్టిచాకిరిపద్ధతి ఈ సంస్థానములయందింకను అచరణయందున్నది. జనసంఖ్యయందు ప్రతిశతి పదునెనిమిది మందిగల హరిజనులు బేగారిపద్ధతినుండి తప్పించుకొలేరు. వీరు గావించు కష్టమునకు ప్రతిఫలముగా కొలది అహారపదార్థముగనో లేక యితరపదార్థముగనో ఈయబడును, ఈ ప్రతిఫలము సిద్ధాంతముగా కొలదిగనున్నను అచరణయందు మాత్రము అనిగూఢానిరాకరింపబడుచున్నది. రాష్ట్రములకు రాజప్రతినిధి (Viceroy) వచ్చిన సమయములయందు ఈ వెట్టిచాకిరి పద్ధతి అతిక్రూరముగా అచరణయందుంచబడును. జన్మించినది మొదలు మరణమువరకు సుమారు పదిలక్షలమంది-పనియందగువారలు అప వశపోషకులు గూడాగలరు—శాశ్వతనేరస్థులుగా పరిగణింప బడుచున్నారు.

రాజపుత్రస్థానమునందు కర్మాగారముల యందు పనిజేయువారి సంఖ్య మిగులకొలదిగానున్నది. ౨౨౪౦ పరిశ్రమలయందు ౧౯౧౦౫ గురు మాత్రమె పరిశ్రమ గావించెదరు. వీరియందు ౭౧౫ స్త్రీలును ౧౨౨౧ మంది పదునాలుగు సంవత్సరముల కంటె తక్కువ వయస్సుగల బాలురును గలరు. వీరు ప్రతిదినము ? నుండి ? గంటలవరకు పరిశ్రమ గావించెదరు? ఇచ్చట 'ఫ్యాక్టరీచట్టములు' లేనేలేవు. పరిశ్రామికులకు విద్యా వృద్ధులకు ఉపకారవేతనము, కాంపెన్సేషన్ (Compensation) మొదలైనటి లాభములు మొదలగు సౌకర్యములు బొత్తిగా లేవు.

జనసంఖ్యయందు సుమారు ప్రతిశతి ౯౦ గురు వ్యవసాయమ్మీద ఆధారపడుదురు. భూమి సంపంతమునగా నిపేరు నిర్ణయములు లేకపోవుటచేతను, ఇతరసహాయ వృత్తులు లేకపోవుటచే తను పైనను పరంపరగావచ్చుచున్న భీతత్వము

చే ధ్వంసము గావింపబడుచున్నారు. రైతులెందుపైకష్టములయం దభివృద్ధి వారు కట్టు ఎక్కువ పన్నుచే సంభవించుచున్నది. మిగుల కొలదిసంస్థానములయందు సరియైన రెవిన్యూ(మాల్గుజారి) చట్టములుగలవు. అధికారులుతమ ఇష్టానుసారము భూమిపన్నులయందు హెచ్చుదల గావించుచుందురు. రైతుచెల్లించునదియొక భూమిపన్నే గాక ఎన్నియో వేరువ ముడుపులుగూడా గట్టవలసివచ్చును. ఈ ముడుపులు చాలావిచిత్రమార్గములయందు కట్టించబడును. ఉదాహరణ రూపముగ్గా గైకొనినచో జోధ్పూరు సంస్థానమునందు మాత్ర వివాహమునకుపుట్టకకై సుమారు ఒకవంద విచిత్రమార్గములవలంబింపబడుచున్నవి బికనీరు మరియు కొతువంస్థానములు దప్ప ఇతరములైన ఏసంస్థానమునందును సహకార (అప్పిచ్చు) సంఘములు వ్యవసాయబ్యాంకులు లేవు. ఈకారణముచేత వ్యవసాయకులు షాహుకార్లబాధచే బరితపించుచుందురు. పరంపరగావచ్చు బీదత్వము వైద్యసహాయరాహిత్యము, అజ్ఞానత, రోగములు అన్నియుగలసి రైతును మిక్కిలి బలహీనునిగా జేయుచున్నవి.

విద్యయందీ సంస్థానములెంతయో వెనుకబడి యున్నవి. జనసామాన్యమునందు నూటికిముగ్గురు విద్యావంతులైన పురుషులుండ ఇద్దరికంటెను తక్కువ స్త్రీలునుగలరు. ప్రాథమికవిద్యప్రజలకొసంగు మార్గములు మిగుల అసమంజసముగా నున్నవి. అల్వారునందు ప్రతి ౨౦౧౧ ప్రజలకు లేక ప్రతి ౩౧ చదరపు మైళ్లకు లేక ౧౭ గ్రామములకు ఒక పాఠశాల గలదు మరియు బికనీరునందు ప్రతి౧౨౧౧౬ ప్రజలకు లేక ప్రతి ౨౩౦ చదరపు మైళ్ళకు లేక ప్రతి 33 గ్రామములకు ఒకపాఠశాల గలదు. సంస్థానాధీశుని స్వకీయమైన ఖర్చులను సంస్థానమునందలి విద్యాశాఖపైన గావింపబడు ఖర్చులను బోల్చిచూచిన పరిస్థితులు తేటతెల్లము కాగలవు.

సంస్థానము	సంస్థానాధీశుని స్వకీయమైనఖర్చులు	విద్యాశాఖపైన ఖర్చు
బికనీరు	ప్రతిశతి ౧౧	ప్రతిశతి ౧.౫
జోధ్పూరు	,, ౧౬	,, ౬.
అల్వారు	,, ౫౦	,, ౧.

ఇతర పరిస్థితులు ముఖ్యముగా గ్రామములయందు, చాలా విచారకరముగ నున్నవి. రాజపుతానా సంస్థానములయందు సరియైన రోడ్లు- పారిశుధ్యత—వైద్యశాలలు, గ్రామములయందు రాత్రులయందు వెల్తురు గలుగజేయు అవకాశములులేవు. వైద్యసహాయము లేక జనులు, వేలకువేలు మరణింతురు వైద్యశాఖపైన వెచ్చించుద్రవ్య జోధ్పూరు, అల్వారు, బికనీరు సంస్థానములయందు క్రమముగా ఆదాయములో ౨ ౨౫ మందియు ౩ మందియు ౧ ౪ మందియు, రాజపుతానాయందలి స్త్రీలస్థితిచూడ సమంజసముగలేదు. వివాహిత స్త్రీలలో ౪౭ మంది వితంతువులుగానున్నారు. రాజవంశములయందు బహుభార్యాత్వము (Polygamy) నున్నది. ఒకభార్యతో సంతృప్తిజెందు సంస్థానాధీశులైనను, లేక జాగీర్దారులైనను అరుదుగా గలరు. శ్రీ శ్రీ జైపూరు మహారాజాగారి భవనమునందు ౩౦౦ స్త్రీ లుండిరి.

[నోటు. ఈభాగమునందలి విషయములన్నియు ౧౯౨౭ డిసెంబరు మాసమునకు జెందిన మాడర్న్ రివ్యూయందు శ్రీయుత రామనారాయణ జాధవ్‌గారిచే ప్రచురింపబడిన "రాజపుత్రస్థానము-నేను" అను వ్యాసమునుండి గ్రైకొనబడినవి. వివరములు కావలసినవారు పైనుదహరింపబడినవ్యాసమును, మరియు పారకుగారి "What are India States" అను పుస్తకమును జూడగలరు."]

రాజపుతానాయందలి సంస్థానములందలి పరిస్థితులు మిక్కిలి అసమంజసముగా నున్నవి. సంస్థానాధీశులు సాధారణముగా నిరంకుశులు ప్రజలమేలును గమనించువారలుగారు. పరిపాలన పూర్వకాలపు పద్ధతిపైన జరుపబడుచు ప్రజల అవసరములతో సానుభూతి రహితమైయున్నది. పరిస్థితులభివృద్ధి గాంచునందులకు విషయములు సంపూర్ణముగా మార్పుజెందవలయును. సంస్థానాధీశులయందు హృదయ పరివర్తన గలుగవలయును

రెండువిధములైన సంస్థానములవర్ణింపబడినవి. ఎన్నియో వెనుకబడిన సంస్థానములున్నప్పటికిని, అమితమాత్ర మభివృద్ధి జెందుచున్నవి. అవి కాలపరివర్తనకొలది ముందంజవేయుచు, సంస్కరణలు ప్రవేశపెట్టబడినవి. బట్లరు కమిటీవారీవిషయమునందీవిధముగ నుడివిరి.

"ముప్పదిమంది సంస్థానాధీశులు శాసన నిర్మాణసభలను స్థాపించియున్నారు. ఇవి సలహాలొసంగునవి మాత్రమైయున్నవి. నలుబదిమందిఉన్నత న్యాయస్థానములను, బ్రిటిషు హిందూస్థానమునందున్నవిధముగనే స్థాపించియున్నారు ముప్పదినలుగురు కార్యనిర్వాహకశాఖలను, న్యాయశాఖనుండి వేరుగావించియున్నారు. ఏబదియాఱుగురు స్వంతవ్యయములకు అవసరమైన మొత్తములను నిర్ణయించినారు. నలుబదియార్గురు ఉన్నతాధికారుల పట్టిక (civil list) ను సిద్ధముగావించినారు. ఏబదినలుగురుఉపకారవేతనములపద్ధతియు ను ప్రావిడెంటు Provident fund పద్ధతియును ప్రవేశపెట్టియున్నారు. ఈ సంస్కరణలు కొన్ని నామమాత్రావశిష్టములుగ నున్నను, ప్రజలపై తమకుగల బాధ్యత సంస్థానాధీశులు దినదినము గమనించుచున్నారు. ఒక నూతనోత్సాహము ఉదయించినది గత ఇరువదిసంవత్సరములయందు పరిస్థితులెన్నియో మారినవి.

దేశీయ సంస్థానములయందు పరిస్థితులు మారుచున్నవను విషయము నిస్సందేహమైనను ఎక్కువ సంస్థానములయందు మార్పు త్వరగా గలుగుటలేదు ఈకారణముచే సంస్థానప్రజలుతొందరజేయుచున్నారు వారు సంస్కరణలకొరకు ఆందోళన ఆరంభించినారు. ఈ ఆందోళన ఇంకను మిగుల ఆరంభదశయందున్నను దినదినా వృద్ధిజెందుచున్నది. కొన్ని సంస్థానములయందు ప్రవేశపెట్టబడిన సంస్కరణలయొక్క నామమాత్రావస్థను వెల్లడిజేయుచు, సంస్థానాధీశ్వరుల గంభీరోపన్యాసములను కార్యరూపమైన సాక్ష్యమొసంగునందులకు వారు తొందరపెట్టుచున్నారు. సంస్థానప్రజలు మేలుకొనుచున్నారు. వారి ఆత్మలయందు లోహము ప్రవేశించినది. వారు సంస్థానములయందు బాధ్యతాయుత ప్రభుత్వము ప్రవేశపెట్టబడునంతవరకు విశ్రాంతిజెందరు. సంస్థానాధీశులు వివేకులైనచో, అభివృద్ధి తొందరగాగలుగు ఏర్పాటులు జేయుదురు పరిపాలననుఅనుభవికపద్ధతులయందు గావింతురు. బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పుదురు. ఏది ఎటులైనను, ముందు తివ్రక దేశీయ సంస్థానాధీశులకు బాధ్యతాయుత ప్రభుత్వములను నెలకొల్పుట అనివార్యము.

(సశేషము)

ప్రకటన

రాజా శివరాజబహద్దరు యెస్టేటు గ్రామములలో వైద్యశాల

అమీరుపేట, ఖైలూర్లాగూడ, యెల్లారెడ్డిగూడ గ్రామములు దినదినాభివృద్ధినొందుచున్నవి. అధికారులును, ధనికులును గృహములను కట్టుకొనుచున్నారు. ఈ గ్రామములు ఖైరతాబాదు, బేగంపేట వీటికి సమీపములో నున్నవి. మహారాజా శివరాజబహద్దరు సంస్థానము కమిటీవారును జనుల ఆరోగ్యవిషయమై పైగ్రామములకొక ఆరోగ్యశాల [ఆసుపత్రి] ఏర్పాటుచేయ నిశ్చయించినారు. పై ఆసుపత్రిలో బీదవారి కందరికిని ఉచితముగా మందియ్యబడును. సంస్థానము తరఫున నూతనముగా కట్టబడిన కచ్చేరీ బంగ్లాలలో నొక భాగములో ౧౫ మెహరు ౪౨ ఫసలీనుండి ఆసుపత్రి [దవాఖానా] ఏర్పాటు చేయబడినది. అది సర్కారు జంత్రీప్రకారము ప్రొద్దున ౭గం॥నుండి ౧౧ వరకును సాయంత్రము 3 నుండి ౬ వరకును తెరచబడియుండును. చుట్టుపట్టులనుండు ప్రజలును దీనివలన లాభము పొందవచ్చును. అందరును లాభము పొందుదురని నమ్ముచున్నాము. ధనికులును డాక్టరుగారి సహాయము పొందవచ్చును.

ప్రకటన

మోటారుకారుల చట్టపు ఉద్దేశానుసారము ౧౩౪౩ఫసలీకొఱకు కిరాయ మోటరులయొక్కయు స్వంత మోటర్లయొక్కయు లైసెన్సులపరిశీలన ౧౫ ఆబాన్ ౧౩౪౨ ఫసలీనుండి ౩౦ ఆజూరు ౧౩ 3 ఫసలీవరకు జరుపబడును. దీనిగురించి వివరములు యిదివరకు వేరొక ప్రకటనద్వారా ప్రకటింపబడియున్నవి. మోటారుకారుల యజమానులు పైవ్యవధిలోనే తమయొక్కయు, తమడ్రైవరులయొక్కయు, లైసెన్సుల ధృవపరచుకొనవలసియు, మోటారుల పరిశీలించునట్టియు యేర్పాటులుగావించి కృతజ్ఞతా పాత్రులగుదురని విశ్వసించుచున్నాము.

మదద్గార్ కొత్వాలు బల్దా
కొత్వాలు బహాద్దరుగారి సంతకముగల
(చిత్తునకనుసరించి)

ఈపత్రిక ఆదర్శముద్రణాలయమున ముద్రించి ప్రకటించినవారు సురవరం ప్రతాపరెడ్డి హైదరాబాదు దక్కన్.

దీక్ష!

(శ్రీ విద్య)

నా ముద్యమమును కొనసాగించుట కొఱకు నేనొండు దినము వ ఘూమకొలయము పై బయలు వెడలుచుంటిని. పగలు పన్నెండు గంటలగువరకు బండి యొక్క స్టేషనుకు చేరి నిలచెను. అంతలోక పెద్దమనుష్యుడు రక్షక భటుల మధ్యమున నడుచుచువచ్చి బండిలో నాప్రక్కనే కూర్చుండెను. అతని ముఖవికాసమంతగా గనుబడుటలేదు. దేహముపై ఖాదీ వస్త్రము లుండినందున స్వరాజ్యోద్యమమున మెలగుచున్నందున శిక్షింపబడినవాడని దలంచితిని. కాని నిజము తెలుసుకొనుటకు నాకు [illegible] చిక్కుటలేదు. ముఖమునుండి చెమటబొట్లు వెంటవెంట రాలుచుండెను. బొబ్బలేక.

పాపమాతడు [illegible] పీడితుడై యున్నాడని మన మున తలచి [illegible] [illegible]

[illegible]

అప్పటికి ప్రభుత్వ కొర్త్యాలయములనుండి "టంగ్ టంగ్" మను ధ్వనులు వినవచ్చెను. పదము గంటలైనది. పెద్దమనుష్యునితో "అయ్యా! [illegible]" యంటిని. [illegible] దామోదరరావు [illegible] "అన్నము తినకపోవుటచే బలవంత [illegible]"

[illegible]

పుత్రపుత్రికా సంతానము గలవాడను నాభార్య బహుపెం కెడి. నాకడపటి కుమార్తె వివాహ సంకల్పమున వరకట్నము లేయనూటపదహార్లు, పట్టుబట్టలు, వెండి చెంబులు [illegible] వారు పిల్లనొంటరిగా [illegible] సిద్ధమైయుండు. అంతట ప్రాణమానములకు లోనయి, యప్పు జేసి వివాహము సలిపితిని. [illegible] పెరిగి పెరిగి [illegible] బుణదాతవచ్చి కంఠముపై గత్తి పెట్టి కూర్చుండెను. అకడపటి పిల్ల వివాహవ్యయములుపోను మిగిలిన ధనము [illegible] నాభార్యకొకేసినది. ఏమిచేయుదు? బుణదాతతో "ఏమున్న [illegible] చేసుకొను"మని కఠినముగ [illegible] పలికితిని. అంతనాతడు ప్రభుత్వ వ్యవహారము నడిపించి, నా వెంటచేయించి వ్యాయస్థానమున [illegible] కష్టకాలము ప్రాప్తించినను తన సౌఖ్యమే [illegible] భార్యయొక్క [illegible] బలవంతముగ [illegible] దృఢమనస్కుడనై [illegible] వనినుడివెను. [illegible]

[illegible]

కాల్లుగడుసుకొనుటకు [illegible] కాగ! [illegible] "[illegible]" యని [illegible] పాపము! [illegible] దరరావుగారు [illegible] "పదుండుము బాబూ" యని [illegible] బల్లపై గూర్చుంటిని, ఇంతగయ్యాళి భార్యతో గాపురము చేయుచున్నా డా బ్రాహ్మణుడను విచారము నామనమున నాటెను. ఎట్టులనో [illegible] [illegible] దీక్షగొని. "[illegible]" [illegible] గ్రామమునందు [illegible] జనులు గుంపులుగుంపులుగ జేరిరి. యువకులును, బాలురు [illegible] [illegible] స్త్రీలును నచ్చుచుండిరి. [illegible] పెద్దమనుష్యునితో స్త్రీల [illegible] కూర్చొన [illegible]

[illegible]

(సశేషము)

ఇట్లు
(విషయ పరిశోధకుడు)
సోదరుడు.

ముల్కీ విషయమైన ఫర్మానుకై శ్రీ ప్రభువుగారికి కృతజ్ఞత

గైర్ ముల్కీ నీకు సలాము
నీ సహాయము మాకక్కరలేదు

——నవాబు బహదరు యారుజంగుగారు

గైర్ ముల్కీ——కిరాయటట్టూ!!

——వామన నాయకుగారు

మా యిల్లు అతిథులకొరకు——డాకూలకు కాదు!!

——నవాబు బహద్దరుయారుజంగుగారు

తేది ౧ అబాన్ ౧౩౫౭ ఫ సాయంకాలము ౫ గంటలకు వివేకవర్ధని హాలులో మౌల్వీ అబుల్ హసన్, సయ్యద అలీసా॥ వకీల్ హైకోర్టువారు [illegible] మజ్లిస్ నవాబుహిసాన్‌గారి అధిపత్యమున, శ్రీనిజాం ప్రభువుగారు ప్రసాదించిన ముల్కీ ఉద్యోగ విషయమైన ఫర్మానును గూర్చి కృతజ్ఞతను ప్రకటించుటకొక సభ సమావేశ మయ్యెను. ఉద్యోగములందు దేశీయులకే యివ్వబడును ఫర్మానుయొక్క అభిప్రాయమై యుండెను. హిందూ, ముసల్మానులు, విద్యార్థులు మొదలగువారిచే ప్రజలచే హాలంతయు నిండియుండెను. సభలో రాష్ట్రీయులు హాజరై యుండిరి. సమావేశారంభమున మిస్టర్ శ్రీనివాసరావుగారు అధ్యక్షులనెన్నుకొనుచు, గతసంవత్సరము ముల్కీల ఉద్యోగ హక్కులగూర్చి దేశీయ [illegible] సంచలనము [illegible] యుండెననియు [illegible] సమావేశ [illegible]. శ్రీనిజాం ప్రభువుగారు ప్రకటించిన ఇప్పటి ఫర్మానును ప్రత్యేకించి రాష్ట్రీయుల హక్కుల సంరక్షణను గూర్చియే అవలంబింప బడినదనియు నేటి [illegible] సమావేశమగుటకు, మనకృతజ్ఞతను ప్రకటించుటయే [illegible] ఉద్దేశ్యమనియు నుడివిరి. తరువాత మిస్టర్ శర్మగారు అధ్యక్షతకై మౌల్వీ అబుల్ హసన్ సయ్యదలీ, సా॥ గారి పేరును పేర్కొనిరి. పిదప అలంకరించి అధ్యక్షులు, ప్రభుత్వోద్యోగములు ముల్కీలకే యొసగబడవలెనని ప్రకటించబడిన శ్రీప్రభువుగారి ఫర్మాను విషయమున రాష్ట్రీయుల కృతజ్ఞతను వెల్లడించుటయే యీసమావేశముయొక్క ఉద్దేశ్యమని తెల్పిరి.

తరువాత శ్రీయుత రామచంద్ర నాయకుగారు, ఉత్తమోత్తముడగు ప్రభువు మనకుండుట మన యదృష్టమని నుడివిరి. ఇతర రాష్ట్రముల ప్రభు [illegible] చూచినచో, మనప్రభువుగారి ఔదార్యము, ప్రజాభిమానమునకు సాటిరాదని తెలియగలదు. ఇతర రాష్ట్రప్రభువులవలె, స్వసుఖాపేక్షయు, స్వార్థలాభోద్దేశ్యము గలవారు కారనియు, లక్షలవిలువగల [illegible] కంటె, ప్రజలసౌఖ్య జీవనార్థమే వారు చింతించుచుందురనియు, ఇచ్చటి ప్రజలు అల్లరిచేయుటయు, తమకష్టములు వారి చెవులవరకు వినబడుటయు, జరుగుటు, కొలవారు స్వహస్తముచే మేలుకోనరనియు, హైదరాబాదీయులు తమ [illegible] ప్రభువుగారి అనుగ్రహమున మేలు చెందుచున్నారు. మరియు తమ విశ్వాసపాత్రులను గలిగి జేసికొను చున్నారు. కొన్ని యీమధ్య ఒక నెలనుండి జరుగుచున్న హక్కుల రక్షణగూర్చి వ్యాపించ బడుచున్న విషయమున కొందరు రాష్ట్రీయులు, సంతసించుటకు మారుగా మకలను బహిష్కారము చేయుటకు ఎటు లుపన్నుచున్నారు. ఇట్టియుద్దేశములతోనే సమావేశపరచ బడుచున్నదని నేను వినుచున్నాననియు, కొంత మనము నీఱుని [illegible] మనసున [illegible] తెల్పిరి. మరియు రాష్ట్రీయ మనను ప్రశంసించుదు కేవలము మా స్తోత్రములకు ప్రభువు గారు సంతసింపరు కాని, హైదరాబాదు హైదరాబాదీయు లకే యను, వారి ఫర్మాను యుద్దేశ్యము సరణమునువనము కార్యరూపమున అవలంబించుటయే వారి సంతసమునకు కారణమగుననియు, ఇతరరాష్ట్రములలో లేని లోపము ఎందుకు కారణమున, రాష్ట్రీయులనునియమించుచుండుట, మనరాష్ట్ర మందట్లుగాక నిష్కారణముగా వారలకొలది గుంపులు కల్పబడుచున్నారనియు వారుతము యుద్యోగమునందు స్థిరపడి యతు పైపువారిని నియమించు నద్దేశ్యముతో ముల్కీలను

అసమర్థులని ప్రకటించుచున్నారనియు, ఒకవేళ వారు వీలుగ నిరించినవారికన్న సమర్థులగు ముల్కీలున్నటులు అనవసరపరచగలరని యుతనచోట రెండువందలైన పాండజాలని రాష్ట్రీయుడు డిప్పుట రెండువేలకన్న నెక్కువ సొమ్మును చేపట్టుచున్నారనియు. ఇంతేకాదు అతడు మనరాష్ట్రమును తనసజములపై మోయుచున్నాడని గర్వించుచున్నాడనియు నుడివిరి.

రాష్ట్రీయులు తమ గర్వోద్రేకమున మనలో హిందూ ముస్లిములకు భేదమును కల్పించుచున్నారను విషయముగూడ ఉపన్యాసకులు ప్రస్తావించిరి. ప్రస్తుతము మనము రాజకీయదృష్టికి పెద్దపుగా వోడుస్థితికి వచ్చినది వీరేయనియు నుడివిరి.

ఉపన్యాసకులు తమ యుపారక్షు. ఆమోరికాలమునాటి నుండియు [illegible], అచ్చటి రాష్ట్రీయుల విషయమున. లోగులను ఆరోగ్యరక్షకుల తరగతిలో చేర్చుట గర్వామమైయుండనట్లు హాలింప బడుననియు, అచటి ప్రవేశానుమతుల [illegible] యున్నను రాష్ట్రీయుడు అచ్చట యేవిధముగు పనికిగాని ఉద్యోగమునకు గాని అర్హుడుకాడు" అను ముద్ర (మొహర్) యుండునటులనియు వివరించిరి. ముల్కీ కానివానికి రాష్ట్ర సంబంధ [illegible] లేదనియు, అతడు ప్రభుసన్మానము కుదుపరాదు కోరాలేనియు మతుప్రయుతమ రాష్ట్రాభిమానమును వెలిబుచ్చిరి. రాష్ట్రీయుల మనోగతములను తమకష్టనష్టములు తెలియజరచుటకు, వీలులేని యనేక ప్రతిఘటనములు గలిగినవనియు, ఇట్టిఫర్మాను జారీచేయ బడుటకు కారణము మాప్రజలయొక్క ప్రభువుగారికెట్లు పరిచయముగునాయని కొందరు రాష్ట్రీయులగు అధికారులు ఆశ్చర్యపడు చున్నారనియు, నుడివిరి.

చాలిసంవత్సరము కొర్కెరూపమున అమలుజరిపిన నేగాని ఫర్మాను జారీయొనంత మ్యాయమున యేమిలాభము: ఫర్మానిమాతముల నమనరించ వలెనన్న స్వార్థాపహారికుల నశింపజేయవలెను. కాని ఈమార్గము ననుసరించిన మనకనేక యుక్కటు సంభవించ వచ్చును. మనను గూర్చి చెడుతలంపులు వ్యాపించవచ్చును. అయితే యిన్ని కష్టములను మన మెదిరించుటకు సిద్ధపడి వలసియున్నది. గైర్ ముల్కీల విషయమున ఇతరరాష్ట్రములందు యిట్టికష్టములు సహింపబడినవని మనమెరుగవలయునని యు. కావున మనము మేలొందిన ప్రభువుగారి సూచనల ననుసరించి రాష్ట్రసేవ చేయుటకు నడుముగట్టవలెననియు. నేటినుండి మన హైదరాబాదునయొక్క గౌరవాభిమానధనములను కాపాడవలెననియు, హిందూ మత [illegible] నిరంతరాయ మగునట్లు చేయవలెననియు సూచించిరి.

తరువాత మౌల్వీ మహమ్మదు అహమదు సా॥ బి.ఏ. ఎల్. ఎల్.బి. గారు, ప్రభువుగారికిగల ప్రజాభిమానమును, రాష్ట్రీయుల హక్కుల రక్షణయందుగల మంచి అభిప్రాయములను ప్రశంసించుచు, ఈఫర్మాను ఫలితముగా మనము కార్యమున కడంగవలెననియు, మనము ఇతరులకొఱకై యూరించక మనలో మనము స్వశక్తిని గల్పించుకొనవలెననియు వచించిరి.

రెండవ సమావేశము

తేది ౨ అబాన్ ౧౩౫౭ ఫ దినమున సమావేశమందు మిస్టర్ కలీముద్దీన్ సా॥ అన్సారీ బి.ఏ.ఎల్.ఎల్.బి గారు ఇట్లు నుడిరి:

ఇప్పుడు ఉద్యోగముల మారకొనుటకై ప్రయత్నించు రాష్ట్రీయులపై మనము దాడిచేయవలయును. మన హక్కుల పైచేయిజామనట్టి రాష్ట్రీయులు, హిందువులైననేమి, ముస

ల్మానులైననేమి; వారిని మన మెదిరింపవలెను. రాష్ట్రీయులకు తెలిసివుల్లియుబడని పద్ధతి ఇతరరాష్ట్రములందును గలదు. తాతీను ననే మన రాష్ట్రమందు గైర్ ముల్కీలకు తెలిసిన్న లీయుకూడను."

శ్రీయుత వామననాయకుగారిట్లుపన్యసించిరి.

"హైదరాబాదీయులలో నెవరుగాని తమ యేలిక విర్ద యుత, అగ్రహమునకు పాత్రులగువారు లేరని నా దృఢవిశ్వాసము. ప్రస్తుతము జారిచేయబడిన, ఫర్మాన్‌యొక్క అభిప్రాయము ఇప్పుడున్న గైర్ముల్కీ యుద్యోగుల తీసివేయుటకు గాదు రాష్ట్రముయొక్క సాధారణపు ఉద్యోగములు మొదలు కొని ఉన్నతోద్యోగములవరకు రాష్ట్రీయులే నిర్ధరుగుచున్నారు. అందుచే ముల్కీ లహక్కులకు పెట్టికవాని కప్పగించబడు మొకలుగల పట్టుచున్నది. మరియు క్రింది యుద్యోగుల ఉన్నతోద్యోగులగు గైర్ ముల్కీల దినుమ సమస్యను గూర్చి వివరించుచు. కనిష్ఠపు చప్రాసీయుద్యోగిగూడ లక్షోప మొదలగు ప్రాంతములనుండి తేబడుచు బడుచున్నాడు. జామాత స్వామివారాలనుంచి హిందువులు ప్రచారాలు తయ్యున్నారని చెరు స్థితియను కొంపను పోర్తితపరుచుటమాని ఇదమిక్కలియవచ్చి ప్రాయ ముయున్నది విద్యాశాఖయొక్క ఉద్దేశ్యములు మన కంతవరకు మనహస్తగతము కాదేమ, రాష్ట్రమునందున గైర్ ముల్కీలు రాజ్యాంగవిషయములన్నియు నెరుగుచున్నారు. కొన్ని కొలదిద్రవ్యము వ్యయపరచబడుచున్న విద్యాభ్యాసకుల సంఖ్య గంటికి పెరకిన్న నెక్కువయగుటలేదు. ఇయుచే విద్యాశాఖయొక్క వ్యవస్థనుండియే యీఫలితము తేలుచున్నది.

ఈఫలితమునకు గైర్ ముల్కీయుద్యోగులే నిదానమునకు కారణమైనది. హైదరాబాదుతో ఏసంబంధము లేకున్నను, కొందరు గైర్ ముల్కీలు తమతాత ముత్తాతలనాడే యిచ్చట ప్రవేశించిరని కొట్టి మేము ముల్కీలమే యని చెప్పుకొనుచుందురు. ప్రథమాగ్ని యిందు వారి స్వస్థానమునకు పంపుటయే వారి నిశ్చయత్వము. హైదరాబాదులోనుండియు తమ స్వస్థానమునకు సంబంధించిన అభిమానము నే యుపమించువారు కొందరుగలరు. ఏనాడైయొక ప్రభుత్వోద్యోగము హైదరాబాదు పరిచయిచే ముల్కీ కాజాలడు. తనకు సంబంధించిన అన్నివిధములగు రాష్ట్రాభిమానములు కోసము ఇతరసంబంధములు త్యజించినవాడే ముల్కీ యనబడుచున్నాడు. అతడు స్వభావసిద్ధముగు ఉద్యోగమునే లోతవచ్చినవాడు కాడు కొన్నుక మనసహితుడే యగును."

నవాబ్ బహాదర్ యార్ జంగు బహద్దరుగా రిట్లుపన్యసించిరి:——

ముల్కీ గైర్ ముల్కీల సమస్య ప్రపంచమందు ప్రతిరాష్ట్రమున ఒకానొకప్పుడు సంభవించుచున్నది సంభవించగలదు. భారతదేశములో మంటర్, ఈ [illegible] రాష్ట్రములందు [illegible] ముసల్మానులలో జరిగిన సంచలనవిషయము పురాణవిదితము. కాని బర్మాలో హిందూస్థాని, టర్కీలో [illegible] భేదభావమున జాడచెడినవిషయము మనము మరచియుండరాదు. మరియు జర్మనీలో గైర్ ముల్కీలవిషయమును వజంగి [illegible] రులను నిజముగా నెరిగియు [illegible] ముల్కీ గైర్ ముల్కీల సమస్య [illegible] [illegible] రాష్ట్రీయులు [illegible] [illegible] యున్నప్పుడు ముల్కీలు [illegible] గౌరవించిరి —— ప్రముఖ్యులు గౌరవించిరి ముల్కీల సర్వశ్రేష్ఠమైన హక్కులు ఈ

[illegible]

ఒక ముస్లింసమస్యా విషయమున నేను చెప్పు విషయము [illegible]

[illegible]

నిజమైన కృతజ్ఞత కొన్నిమాటలు జెలియచ్చుటచే గా [illegible]

అధ్యక్షుని యుపన్యాసము

[illegible] అధ్యక్షోపన్యాసము ప్రారంభించుచు ఇట్లు జెప్పిరి —

హైదరాబాదు [illegible]

[illegible]

తీర్మానములు

[illegible]

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సంII భాద్రపద బII ౭

సోమవారము

ముల్కీల కర్తవ్యము

ఇదివరకొకసారి మనము ముల్కీ — గైరు ముల్కీ సమస్యను గూర్చి చర్చించి కడపట "ఈ సమస్యను గురించి ఎన్ని యోచనలు వ్రాసినను మా ముల్కీ సోదరులును సర్వాప్రియమైన ప్రభువు గారు సహనతో మంతురనియే విశ్వాసము" అని వ్రాసియుంటిమి. ఇప్పుడు అసమ్మత విషయములో [illegible] అదే ధోరణితో చర్చించ పూనుకొనుచున్నాము.

మ. ఘ. వ. నవాబ్ ప్రభువుగారు సంబంధించినంతవరకు నాటి [illegible] ప్రారంభ వ్యాసము స్పష్టముగ తెలిపితిమి. [illegible] ప్రభువుగారికి [illegible] కర్తవ్యమై [illegible] మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదూరుగారును ముల్కీలనే సర్కారు ఉద్యోగములలో [illegible] కల్పితముగా ఉత్తర్వు గావించినారు. ఇంతే ఇంతే మనము ప్రభువుగారికిని యు మంత్రివర్యులకుండియు [illegible] చెప్పవలసినది కానిదే. ఒకొకని [illegible] చేరినది. ముల్కీలకే సర్కారు ఉద్యోగములు ఈయవలెనని ప్రభువుగారి [illegible] ప్రధానమంత్రిగారుండియు [illegible] ముల్కీలకు [illegible] వ్యాసమునందు మేము చర్చించవలసి నాము.

ఈసందర్భమున "[illegible]" బులెటిన్ పత్రిక [illegible] ముల్కీలను [illegible] ప్రభువుగారి [illegible] యధికారులచే [illegible] సూచించుటయే [illegible]

[illegible]

మేలొ్నన్న ముల్కీలును లాగుచున్నారు. ఇంతే కాక [illegible] గైరుముల్కీలనెవే పోవుచున్నది. ముల్కీలు [illegible] తమచేయగోరిన ఉద్యోగములందు [illegible] గైరు ముల్కీలు అభ్యంతరము లను కల్పించుచున్నారు. [illegible] వివేకవర్ధని హాలునందు జరిగిన ముల్కీల ధర్మాను కృతజ్ఞతసభలో ఉపన్యసించిన పలువురు గైరుముల్కీలవలన మన రాష్ట్రీయులకు నిరుద్యోగమే కాక మనోదార్ఢ్యముగ [illegible] సంప్రాప్తమగుచున్నదో చక్కగా వర్ణించినారు. [illegible] రాష్ట్రములో గైరుముల్కీలు తమస్థానముగ నిల్పుకొనుటకు కల్పించు అభ్యంతరములవలన రాష్ట్రీయ ముల్కీలు [illegible] లను [illegible] మ. ఘ. వ. ప్రభువుగారికి నివేదించుటకు [illegible] ఇప్పుడు [illegible] గుణము వదలవలసియున్నది. అంతేకాక తాము గమ్యస్థానము చేరబోగా తమను కల్పించబడు విఘ్నములన్నిటిని [illegible] ఉపాయ [illegible] అవసరమైయున్నది.

[illegible] ఉద్యోగములో కొందరు ముల్కీలు ముల్కీలకే ఉద్యోగములీయవలెనని [illegible] కూడను [illegible]

[illegible]

కాబట్టి [illegible] ఒక ముల్కీలసేవను [illegible] అవసరమైనప్పుడెల్ల దాని [illegible] లాభకరము.

ప్రపంచములో బాల్యవివాహములు [illegible] "శారదా శాసనము" ఏర్పడినప్పటి [illegible] అమలులోనికి [illegible] కాని తర్వాత కొంత కాలమునకు [illegible] సంఘ సంస్కర్తలు [illegible] సంఘములుగ నేర్పడి శారదా శాసనోల్లంఘన సందర్భములను [illegible] అమలుపరిచి [illegible] మేము సూచించుచుంటిమి ముల్కీల సంఘములు [illegible] విద్యాశాఖలో [illegible] ఉద్యోగమునకు [illegible] ప్రభువుగారు తెలిసికొనక [illegible] పత్రికా [illegible] ప్రభువుగారికి [illegible] మా విశ్వాసము.

—

స్థానిక వార్తలు

దాసీపుత్రుని హక్కు లనుగూర్చిన వ్యవహారము

వరంగల్ జిల్లా తాలూకా ఆత్మకూరులో ధనవంతుడగు దేశాయి ఒకరుండెను. వారికి స్థిరచరాస్తులైన నేమి, వతన్ లైన నేమి ఈవిధముగ రూ 2 లక్షల విలువగల ఆస్తి గలదు. ఆయన చనిపోయినపిమ్మట బాపురెడ్డి అను నౌకరు తాను ఆయన దాసీపుత్రుడననియు కాబట్టి ఆయన ఆస్తియంతయు తనకే చెందవలెననియు ప్రతివాదియగు వెంకట ధర్మారావు పై జిల్లా వెంకటరామనరసయ్య దేశాయిగారు శాస్త్రీయముగ దత్తుచేసికొన్న పుత్రుడుగాడనియు వరంగల్లు సదర్ అదాలత్ కోర్టులో వ్యవహారము చేసెను. ప్రతివాది వాది వెంకట రామనరసయ్యగారి ఔరసపుత్రుడు కాదనియు, ఎట్లనగా ఆతని తల్లి ఇందిరాబాయి సాధారణమైన ఉంపుడుకత్తెయే యనియు, వెంకటరామనరసయ్య వ్రాసిన అనేక పత్రములలో వాదిని కుమారునిగా వ్రాసియుండలేదనియు, తాను సక్రమ భార్య అగు మాతతో పుట్టిన కాబట్టి తానే పుత్రుడననియు వాదించెను. అందుకు జవాబు చెప్పుచు వాది తాను న్యాయసమ్మతమైన పుత్రుడు కాని క్లుప్తీకరించిన దీనికి దాసీపుత్రునికి రావలసినట్లు ఆస్తిలో ఒకభాగము రావలెను అనెను. ఎంతో సాక్ష్యము గ్రహించిన తరువాత సదర్ అదాలత్ జడ్జి వాది ఆస్తి యంతయు పొందవలెనను వాదము త్రోసివేసి, ప్రతివాది దత్తత నంగీకరించుచు, వానికి దాసీపుత్రునికి భాగము నివ్వవలెను అని తీర్మానించెను. వెంకటరామనరసయ్యకు వాది తల్లికి వివాహము జరిగిన విషయమును గూర్చి సాక్ష్యము చేసి వానిని ఋజువుపరచుకొనలేదు.

ఈతీర్పుపై వాది తన తల్లి వివాహమును గూర్చిన తన వాదమును మరల సమర్థించుకొనుటకై హైకోర్టుకు అప్పీలుచేసెను. ప్రతివాదియు నాల్గవ భాగము బాపురెడ్డికి చెందరాదని సమర్థించుటకు అపీలుచేసెను. వానిని విచారించు న్యాయమూర్తులు నవాబ్ అక్బర్ యార్ జంగు బహదర్ గారును, నాజర్ యార్ జంగు బహదర్ గారును, సిద్దిక్ యార్ జంగు బహదర్ గారును—వీరియెదుట మహారేవర్ 1 నాడు ప్రారంభమయ్యెను. అప్పుడప్పుడు జరుగుచు మెహర్ 10 వరకు విచారణ జరిగెను. తుదకు వ్రాతలో 50 పేజీలుగల తీర్పును న్యాయమూర్తులు మెహర్ 29 వ తేదినాడు చదివిరి. వారు వాదిభార్య అవరుద్ధస్త్రీ గాజాలదని నిర్ణయించి అతని అప్పీలును ఖర్చులతో సహా త్రోసివేసిరి. ప్రతివాదియొక్క దత్తత్వము ఋజువైనట్లు స్థిరపరచబడెను.

ఆడు స్త్రీగారిని రాయితో కొట్టిన నేరము

సికింద్రాబాదు క్లైవ్ స్ట్రీట్ యింజనీరింగు వర్కుషాపులో యలెక్ట్రిక్ సెటర్ ఏ. వా. లు అను అతడు అషట్ అను పేరుగల 18 సంవత్సరముల యువతియొక్క కూతురిని పెండ్లిచేసికొని కొంతకాలముగ నుండెను. ఈమధ్య భార్యాభర్తలకు మనస్పర్ధ అగుటచేత భర్త భార్యను పుట్టింటికి పంపెను. భార్య భర్తనుండి భరణముకొరకై సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటుకు దరఖాస్తు పెట్టెను. ఇట్లుండ ఆగస్టు 31 నాడు భర్త తన అత్తగారింటికిపోయి ఆమెను దూషించగా ఆమె పోలీసుల సహాయమును కోరబోవుచుండగా ఆమెను అతడు తేరుబరువుగల రాయితో కొట్టినట్లును, ఆదెబ్బకు మూర్ఛిల్లిన ఆమెను ఒకరు ఆసుపత్రికి గొనిపోయిరనియు తెలియుచున్నది. ఆమె తర్వాత పోలీసులకు తెలిపెను. ఆ నేరము విచారణ సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటు విచారణకు సెప్టెంబరు 8 వ తేదీ వచ్చెను.

"ఫ్రీ ప్రెస్సు పత్రిక ధరావత్తు

రూ 10000 లు స్వాధీనపరచు కొనబడెను

బొంబాయి "ఫ్రీప్రెస్సు పత్రిక" లో జూలై 9 వ తేది ప్రకటింపబడిన "గ్రంథంలో విమోచనకు ఫాల్ వరల్డ్స్" అను వ్యాసమును ఆగస్టు 5 వ తేది ప్రకటింపబడిన "ఫండ్ వాచ్ టవర్" అను వ్యాసమును ప్రెస్సు చట్ట నిబంధనలకు విరుద్ధముగా నున్నవని బొంబాయి ప్రభుత్వమువారు సదరు పత్రిక ఫ్రీప్రెస్సు చెప్పి మ్యాజిస్ట్రేటు వారికి ధరావతు చేసియుంచిన రూ 20000 లలో రూ 10000 ప్రభుత్వమునకు చెల్లవలెనని ఉత్తరువు చేసినారు.

అందమైన బిడ్డ

శానిటరీ ఇన్‌స్పెక్టరు

శ్రేష్టమైన మీ లోధ్రను నా భార్యకు వాడితిని.
దానివల్ల నాకు అందమైన శిశువు కలిగెను.
మీకు నా వినయ నమస్కారములు.
యమ్. సటరాజ మునిసిపాలిటీ యూర్,
శానిటరీ ఇన్‌స్పెక్టరు
మాయూరము
మీ కేమిన్ని సదుపాయములకు
క్రింది అడ్రెసుకు వ్రాయుడు.

కేసరి కుటీరము

ఇండియన్ కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్టు
యగ్మూరు మదరాసు.
హైదరాబాదు దక్కను ప్రాంతపు ఏజెంట్లు:—
మహమ్మదు అండర్ సన్ హైదరాబాదు (దక్కను.)




సంజీవన్ మికశ్చరు

కలరా, అజీర్ణము, విరేచనము అన్ని కడుపునొప్పులకు—వెంటనే తప్పక గుణమిచ్చును. వెల సీసాకొకటికి 12 అణాలు. ధరల పట్టీకొరకు, ఇంకా వివరములకును క్రింది అడ్రసుకు వ్రాయుడు:—

ధి శ్రీ కలియాణ్‌జీ ఆనంజీ.,
షేక్ మెమన్ స్ట్రీటు, బొంబాయి 2.

కెమిస్టులందరి షాపులలో దొరకును.



ఏజెంటు:—
యమ్. జ ఘాలాల్,
జేమ్స్‌స్ట్రీటు, సికిందరాబాదు.



విత్తనములు

నేను పలురకముల కూరగాయల శ్రేష్ఠమైన విత్తనములు అమ్ముచున్నాను. కావలసినవారు ఉత్తరములు వ్రాయవలెను. తోటలకు కావలసిన మొక్కలు కూడ నావద్ద దొరుకును.

యం. కే. సిద్దరామయ్య
తోటవ్యవసాయ వినాయకుడు
రూపాయి ప్రస్తుత విలువ కూరగాయలు విక్రయించు
ది హైద్రాబాదు కల్చరల్ యునివర్సిటీ
రోడ్డు, సికిందరాబాదు హైదరాబాదు

నవాబ్ బహాదూర్ లక్ష్మీనారాయణ్ సేటుగారి

నిర్యాణస్మృతి

(రాజకృష్ణ సీతారామ శోకపంచకమ్ములు . . [illegible])

సీ. అనుకోని [illegible] సిం♦హాసనంబున నున్న
తండ్రిగారిని జూచి ♦ తరలినావా?
యనిమిష కాంతాము♦ఖాంభోరుహాస్మృతి
[illegible] జరజూడ ♦ గోరినావా?
సారవిహీన సం♦సార సాగరమందు
తడయరాదని యెంచి ♦ వెడలినావా?
తనకేదియేని గొ♦ప్ప పనిగల్గి యోచింప
బూనినుంగ్రమ్ముకు బిల్వ♦బోయినావా?
దానధర్మామృతంబున ♦ ధరణి నింపి
[illegible] స్వర్గలోకము♦నందు [illegible]
త్యాగమును జూపెదనటంచు♦ నేగినావా?
లక్ష్మినారాయణా మహా♦[illegible]గను.

సీ. బహుసినాడవు "దివాన్♦బహదూరు" బిరుదంబు
[illegible] సంఘము ♦ [illegible]
చేసినాడవనాథ ♦ శిశుపోషణంబును
[illegible] ♦ [illegible]
నలిపినాడవు [illegible] ♦ [illegible]
ముదముల్ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] చేసిన [illegible]
ధర్మంబు లభివృద్ధి ♦ [illegible]
భోగమును త్యాగమును నీవు♦ [illegible]
[illegible] ♦ [illegible]
లక్ష్మినారాయణా నేడు ♦ [illegible]
స్వర్గలోకంబు చేరగా ♦ [illegible]

సీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible]
[illegible] ♦ [illegible],
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible].

ఉ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]!

[illegible]

[illegible]

జాబులు

[illegible]

[illegible] ... ఒక రెడ్డి ... [illegible] ... Discipline ... [illegible]

[illegible] ... (Discipline) ... [illegible]

[illegible]

[illegible]

[illegible]

లుచుండెను. (౧) ఉపాధ్యాయుల పూటకూళ్ల గృహములకంటె నెక్కువ లాభకారిగాలేదు (౨) విద్యార్థులు సరియైన శిక్షణయునొందుచుండలేదు ఏ సినిమాయందు విద్యార్థులే యగపడు చుండెను.

కార్యనిర్వాహకులీ సంస్థను, ఆక్షేపణ రహితముగా జేయుటకుగాను సర్వదా ప్రయత్నించుచున్నారు గొప్ప గ్రంథాలయము, వాక్ష్యవాద సభ నాటక సంఘము క్రీడల సంఘము మొదలగు ఏర్పాటులుగలవు. ఇట్టి ఎక్కువ వెలతో నడుపబడుచున్న పాఠశాలను ఒక రెడ్డిగారిచ్చుటకైన జ్ఞాపకలదా! వారుజూపించ జాలిన దాని నిర్వహణ చేయుటకు తప్పక ఉండవలెను. ఇటువంటి తీవ్ర కర్తవ్యములను నిర్వహింపజాలినంత దృష్టియుండు మాత్రము లేదు.

విద్యార్థుల శిక్షణను సంబంధించిన నియమములు, కొలది కఠినముగా గావింపబడుచున్నవి. వీటి కాఠిన్యతను విద్యార్థులే ఆక్షేపించుచున్నారను విషయము గమనింపవలసినది. ప్రతిదినము రాత్రి ఎనిమిదిన్నర గంటలకు విద్యార్థులహాజరీ దీసుకొబడి ప్రధానద్వారము, ద్వారపాలకునిచే మూయబడును. ఏ విద్యార్థికైనను ఎక్కువకాలము రాత్రియందు బైట యుండవలసివచ్చిన, సరియైన కారణములను తెలిపి మొదటే అజ్ఞను పొందవలయునను నిబంధన గావింపబడియున్నది.

మనివాళ్ళ సంపూర్ణముగా నిర్దోషియని జెప్పజాలను. గాని ఇటువంటి ఉద్దేశములుగల ఎన్నియో ఇతర సంస్థల ప్రకారము ఇదిగూడా పనిజేయుచున్నదని మాత్రము జెప్పగలము.

ఇంకొక విషయము గమనింపవలసినదేమనగా, ఈసంస్థయందలి విద్యార్థులందరిపైనను సమానమగు శిక్షణాకాఠిన్యము జూపింప నవకాశము లేకుండ నున్నది. ఇచ్చట సుమారు ఎనిమిదిసంవత్సరముల వయస్సుగలిగి, ప్రథమ ద్వితీయ తరగతులయందు విద్యనభ్యసించు బాలురు మొదలుకొని ఇరువది యైదు సంవత్సరముల వయోపరిమితిగలిగి విశ్వవిద్యాలయమునందు ఉన్నతవిద్య నభ్యసించు విద్యార్థులవరకు గలరు. ఎక్కువ వయస్సుగల విద్యార్థులకు చిన్నవయస్సు గలవారికంటె నెక్కువ స్వాతంత్ర్య మీయవలసిన అవసరముండవలయునంగీకరించినవిషయమే కావున, హాస్టలు అధికారులు గూడా తమ శిక్షణా కాఠిన్యము అవసరమున్నంతవరకు ఉపయోగించు నేర్పాటులు గావించియున్నారు. కొన్నిసార్లు ఈ రెడ్డిహాస్టలుయందు మాత్రమేగాక సంస్థల విషయమునంతటను ఆరోపించుచున్నారు. ప్రజాహిత కార్యములయందు కొంత అనుభవముగలిగి, శాశ్వతమహిమ గల్గియున్న ఇటువంటి ప్రాతయు ప్రతికాముఖము ప్రముఖ సాహసము

...తిండిన ఏ కార్యమైన లేనట్లు హముకున నన్న... సత్ఫలమైన ఉద్దేశముతో నడుపబడుచున్నది గావున, అపవాదముమండి... యొక రెడ్డిగారికిందే మైన దోషములగపడిన, సకాలమైన సూచనలను కార్యనిర్వాహకులకు జేసిన, సంతోషముతో వారి సూచనలను కార్యరూపముగ బెట్టి ప్రయత్నింపగలరు.

కార్యనిర్వాహకులు విద్యార్థుల సహాయమునొందు ఏర్పాటు గావింపబడియున్నది. విద్యార్థులచేత నెన్నుకొనబడిన సభ్యులుగల యొక సంఘము సోదర విద్యార్థుల సౌకర్యములు, భోజనశాల ఏర్పాటులు, మరియు ఇతర కార్యనిర్వహణయందు అధికారులకు సహాయముకొరకు నేర్పాటు గావింపబడినది.

హాస్టలును సమంజసముగా నడుపుటకుగాను కార్యనిర్వాహకులు తగు శ్రద్ధ వహించుచున్నారని, వేరె జెప్ప నవసరములేదు. అదిగాక, ఈసంస్థ కొంతకాలము క్రిందటనెప్పుడు మంచిస్థితియందున్నది. దీని కార్యనిర్వాహక సభ్యులందరు గౌరవముగా పనిజేయుచున్నారు. వీరు తమ ఆమూల్యమైన కాలమునుండి ఎంతయో భాగము సంస్థసేవయందు వినియోగించుచున్నారు. ఈవిధమైన ఆశాలోకిత సేవాభావమునకు, నిష్కామముగా పనిజేయు కార్యనిర్వాహకులకు ఏమో నష్టము కలుగును. మనకీలేఖ వ్రాసిన ... గారు ... విద్యార్థి సహోద్యోగముగా ... కార్యనిర్వాహకులతో బాటు కొంత బాధ్యత వహించి దోషములన్నియు దిద్దుటకు ప్రయత్నించిన బాగుండెడిది. ... బాలుర ... వేసెను.

ఇట్లు
... కార్యదర్శి
... రెడ్డి విద్యార్థి వసతిగృహము

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి వ్యాపారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు అనివ్రాయుడు.

No. ...

NegNoM.21

STAMP

Printed and Published by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K.Bala krishna Reddy